# హనుమంతుడి పెళ్ళి



'మిత్రవింద'

'జటా తీటా హద్ద గద్ద గల్లలాట పట్టు
పావకే... ఎవరూ?"

"ఏందయ్యోవ్! నీగోల! దారి డ్డంలే!"

"ఎవరూ ఢింబకా నువ్వూ?"

"ఢింబకా! నీ తోకా నీవీణా — ందు నువ్వెవరో చెప్పు!"

"ఓరి డింబకా! ఎంత అహంనీకూ! వణ విరచిత శివస్తోత్రం వినలేని బధి డా... అదలా ఉంచు ఎక్కడి కా...?"

"ఓహో తమరా బ్రహ్మచారి ంగవా? అందుకే ఆ రచయిత్రీ మరి గురించి అలా రాసింది?"

"ఎవరా రచయిత్రి? నా గురించి

"మీరు శృంగార రసలేశమూ లేని నీరసులట! మీ గానంలో బొత్తిగా సరసం లేదట! మిమ్మల్ని చూస్తూ చూస్తూ ఏ ఆడదీ వరించలేదట! అందుకే పాపం బ్రహ్మచారిగా వుండిపోయారట!"

"అలాగా నాయనా! ఆలోచించాల్సిన విషయమే! మూడు యుగాలుగా బ్రహ్మచర్య వ్రతం పాటిస్తున్నాను. కానీ ఎవరూ అంతమాట అనడానికి సాహసించలేదు. నన్ను ఆ రచయిత్రి దగ్గిరకు తీసుకెళ్తావా?"

"ఎందుకూ?"

"ఎందుకేమిటి నాయనా! కామశాస్త్రం నేర్చుకుంటాను."

"ఈ వయసులో ఇంకానీకు...?"

"అయ్యో అదేంమాట! ఆ రచయిత్రి అంత మాట నన్నే అన్నదంటే ఆమెకు ఏవయసు వారికైనా కామశాస్త్రం బోధించే విజ్ఞానం ఉన్నదన్న మాటే!"

"సరే పదవయ్యా నీ తోకా నువ్వూనూ!"

"ముహుర్ ముహుర్ నినింప నిర్ఝరీ భూత..."

"అబ్బబ్బ ఆపవయ్యా గోల! నీ సంగీతం కంటే నీ తోకే నయం!"

"ఇంకెంత దూరం నాయనా!"

"ఇదుగో! ఇదే ఇల్లు! స్వామీ మరో విషయం ఆమె మీ గురించే కాదు తోటి రచయిత్రుల గురించి కూడా కటుకథలు

"తప్పుకోండి! తప్పుకోండి! ఎవరు మీరు ఇంట్లోకి జొరపడుతున్నారు? ఏమిటయ్యా మీదమీదకూ వస్తున్నావ్? నీ తోకా పైగా పీణ ఒకటి! తప్పుకో!"

"నువ్వెవరు నరాధమా! నీ కంటే మా తాత జాంబవంతుడే సుందరుడు!"

"ఏయ్! ఎవరు నువ్వు? హద్దు మీరుతున్నావే? నేనెవర్నో తెలుసా?"

"ఎవరు ఢింబకా నువ్వు? నేను మహారచయిత్రి దర్శనం చేసుకోవడానికి వచ్చాను."

"నేను ఆమె భర్తను!"

"అంటే! ఆమెను భరిస్తున్నావన్నమాట! భరించు నాయనా భరించు! ఎవరి కర్మకు ఎవరు కర్తలు, నిన్ను చూస్తుంటే నిజంగా జాలి వేస్తుంది సుమా!

"పోతావా లేదా ఇక్కడ్నుంచి?"

ఎలా వెళ్తాను మీ ఆవిడ దగ్గిర కామశాస్త్రం నేర్చుకోకుండా?"

"తప్పుకోండి! తప్పుకోండి!"

"నీ తప్పుకోవడం పాడుగాను? ఎవరయ్యా ఆ వస్తున్నది".

"ఇంకెవ్వరు మా ఆవిడ!"

"ఎవరండీ అతనూ? షూటింగు నుంచి వచ్చినట్టున్నాడు? ఆర్జా జనార్దనరావా?"

"నువ్వేనా ఆ రచయిత్రివి?"

"మీరెవరండీ?"

"నా గురించి రాశావుగా నన్నే గుర్తించలేదా? నేను హనుమంతుడిని. బ్రహ్మచారిని! శృంగారం తెలియని వాడినని ... ఏదేదో వ్రాశావటగా! అందుకే నీ దగ్గర కామశాస్త్రం నేర్చుకుందామని వచ్చాను మొటికా!"

"ఎవరు నువ్వు? ఏమిటా పిచ్చి వాగుడు? వెధవ హనువంతుడి వేషమూ నువ్వూనూ!"

"ఇది వేషం కాదు మొటికా! నేను ఆంజనేయుణ్ని! సూర్యపుత్రి సువర్చల నన్ను ప్రేమించింది. నేను ఆమె ప్రేమను తిరస్కరించాను. ఇంకా చాలామంది ప్రేమిస్తున్నామన్నారు గాని నేనే వాళ్ళ కేసి చూడలేదు. ప్రేమకూ మోహానికీ భేదం తెలియని అజ్ఞానివి! నా గానం రసహీనంగా వుంటుందంటావా? నాకు శృంగారం తెలియదూ! మరి నీకు తెలుసా?"

"ఆ! తెలుసు! అందుకు నేనే సాక్షిని?"

"ఆ ఘో రిం చా వ్!

నీకంటే నా తోకే నయం! దానికి కూడా ఓ ప్రత్యేకమైన గుర్తింపుంది! పెళ్లాం, పేరుకు తగిలించుకున్న తోక వేగా నువ్వు? నీ పెళ్ళాం కంటే నా మండలు పాంచాలేనయం! అయిదుగురు మగధీరుల్ని కట్టుకుంది. నీ పెళ్ళానికి అలాచేసే దమ్ముందా? లేదు. అందుకే పాపం తోటి వారిజీవితాన్ని అక్షరాలో చూస్తూ తృప్తి పడుతోంది!"

"షటప్ ! ముందు ఇక్కడినుంచి పోతావా లేదా ? పగటి వేషాలు వేసుకొని బతికే వెధవ్వా..."

"నీ దగ్గిర కామ శాస్త్రం నేర్చుకొని గాని వెళ్ళను !
'పిల్లలతో పిక్నిక్' అనే పుస్తకంలో కాత్యాయన శాస్త్రాన్ని మించిన శృంగారాన్ని పలికించావట్లగా ?

"రాస్కెల్ !"

"ఏమన్నావ్ ?"

"అయ్యో నా భార్యకు తోకతో చుట్టేసి పైకి ఎత్తేస్తున్నాడు ఈ కోతి గాడు. అయ్యో గాల్లో నిలబెట్టేశాడు ! అయ్యో భయంతో ఆమె ముఖం బిగిసి పోతోంది. రక్షించండి ! రక్షించండి ! నా భార్యను రక్షించండి"!

"ఎందుకయ్యా లబలబలాడ్తావ్ ? అర్థం అయింది. నీ భార్య శృంగారం శృంగారం ! అంటూ ఎందుకు అంతగా లొట్ట లేస్తుందో అర్థం అయింది !"

"స్వామీ ! క్షమించండి ! నాకు ఊపిరి సలపటం లేదు. నన్ను కిందికి దించండి"

"మళ్ళీ నాగురించి రాస్తావా ?"

"రాయను స్వామీ !"

"తోటి రచయిత్రుల, రచయితల వ్యక్తిగత జీవితాల మీద బురద చల్లడానికి ప్రయత్నించవుగదూ !"

"చనుస్వామీ ! నన్ను నేలమీదకు దించండి !"

"ఏదీఒక్కసారి నాస్తోత్రం..."

" ఆంజనేయం మహావీరం, బ్రహ్మవిష్ణుశివాత్మకం తరుణార్క ప్రభోశాస్తం రామదూతం నమామ్యహం."


అనేక విషయాల

అధ్యయనం